

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

అప్రమత్తతే మనకు రక్షణ



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 257 పేజీలు - 08 వెల - 05/-

శనివారం 12-09-2026


## ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

● ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత ముఖ్యం ● సముద్ర వాణిజ్యానికి పెరుగుతున్న అంతరాయాలపై ప్రధాని మోదీ ఆందోళన ● ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పెరిగిందన్న ప్రధాని

బ్రిక్స్ దేశాల మధ్య పెట్టుబడులు, భాగస్వామ్యం పెరగాలని పిలుపు




2

## పుతిన్‌తో మోదీ కీలక భేటీ

- బ్రిక్స్ సదస్సు సందర్భంగా పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ
- రష్యా అధ్యక్షుడికి 'తిరుక్కురళ్' రష్యన్ అనువాదం బహూకరణ
- తమిళ ప్రాచీన సాహిత్య గ్రంథం తిరుక్కురళ్
- మానవతా విలువలు, నైతికతపై తిరువళ్లువర్ చేసిన రచన




బ్రిక్స్ సదస్సు-2026 నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య కీలక ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, పుతిన్‌కు ఒక విశిష్టమైన సాంస్కృతిక కానుకను అందజేశారు. ప్రాచీన తమిళ సాహిత్య గ్రంథమైన మిగతాది 2లో

## దస్త్రాల పరిష్కారంలో జాప్యం వద్దు...

రెండ్రోజుల్లోపు ఫైళ్లు క్లియర్ చేసినవారికి అభినందనలు... గంటల్లో పూర్తి చేసిన వారికి సీఎం ప్రత్యేక ప్రశంసలు

# వేగం పెంచాలి

సమావేశానికి గైర్హాజరైన అధికారులపై సీఎం ఆగ్రహం...వివరణ తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశం

- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు వెంటనే పరిష్కృతం చేయాలి
- ఇక ఆన్‌లైన్‌లోనే అన్ని దస్త్రాల నిర్వహణ... నెలరోజుల్లో భౌతిక ఫైళ్లకు ముగింపు
- స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది జాబ్‌ఛార్ట్ సిద్ధం చేయండి
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో




అమరావతి, సెప్టెంబర్ 11:- ప్రభుత్వంలో పాలన వేగంగా సాగాలంటే దస్త్రాల పరిష్కరించడంలో జాప్యం ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులను ప్రశంసించిన సీఎం.. గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల సమయం తీసుకుంటున్న మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుకు కొందరు అధికారులు హాజరుకాకపోవడంపై సీఎం తీవ్ర



### విద్యే జీవితాన్ని మారుస్తుంది.. అసెంబ్లీలో సీఎం రేవంత్

# కీలక వ్యాఖ్యలు

● విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమన్న సీఎం ● ప్రత్యేక విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని వెల్లడి ● 28,163 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులున్నట్లు వెల్లడి ● ఏడాదిలో 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినట్లు ప్రకటన ● 10,600 మంది టీచర్లకు 55 రోజుల్లో నియామక పత్రాలిచ్చినట్లు వెల్లడి

విద్యే జీవితాలను మార్చే శక్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుకు దూరమైతే ఎంత ఆస్తి ఉన్నా సామాజికంగా వెనుకబడే పరిస్థితి ఉంటుందని చెప్పారు. 2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందన్నారు. అక్షరం ఒక్కటే మనిషి మిగతాది 2లో

## నేతన్న భరోసాకు కీలక మినహాయింపు

- మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రం, వేతన వివరాలు అందిస్తే సరిపోతుంది

● బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదు ● 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు ఇస్తాం ● అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ● నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యం ● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



2

అమరావతి : నూతన నేతన్న భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న చేనేతలకు ఊరటనిచ్చేలా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్న భరోసా పథకం కింద పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేతలు బ్యాంకు స్టేట్ మెంట్ అందజేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మాస్టర్ వీవర్ నుంచి వేతనాలు తీసుకున్న వివరాలు అందజేస్తే సరిపోతుందన్నారు.

### 22ఏ నుంచి సామాన్యుల భూములు

# తొలగించాలి

● రేవంత్ రెడ్డి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారన్న హరీశ్ ● మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ ● సామాన్యుల ఆస్తులను 22ఏ నుంచి తొలగించాలన్న హరీశ్




2

తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్

### మున్సిపల్ ఎన్నికల

# నోటిఫికేషన్ ఆ రోజే ?

● అక్టోబర్ 3 లేదా 4న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్? ● మున్సిపల్ ఎన్నికలకు ముమ్మరంగా కసరత్తు ● కోర్టు కేసులు కొలిక్కి వస్తే ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం ● అక్టోబర్ 1న కొత్తగా 3 లక్షల పెన్షన్ల పంపిణీ ● 15 రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసే యోచన



ఏపీలో మునిసిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం అయింది. ఒక విధంగా కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది అని చెప్పుకోవాలి. ఇప్పటికి ఇరవై రోజుల వ్యవధిలో ఏపీలో మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది అని అంటున్నారు. అంటే అక్టోబర్ 3 లేదా 4వ తేదీలలో కచ్చితంగా నోటిఫికేషన్ వెలువడుతుందని అంటున్నారు. ప్రస్తుతం ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కోర్టులో కేసులు ఉన్నాయి. బీసీ రిజర్వేషన్ల మీద అలాగే సర్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత వచ్చే కొత్త ఓటర్ల జాబితాను మిగతాది 2లో

# శతాబ్దం కాలం

## నాటి భూ సమస్యలూ పరిష్కరిస్తున్నాం

8వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



● సుదీర్ఘంగా వివాదంలోని రూ.5 వేల కోట్ల విలువైన 31 వేల ఎకరాలకు విముక్తి ● ఏపీకి వచ్చే పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా నైపుణ్య శిక్షణలి ● పీఎం సూర్యఘర్ పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేయండి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సెప్టెంబర్ 11: రాష్ట్రంలోని భూముల వివాదాలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల చాలా భూములు వివాదాల్లోకి వెళ్లాయని... ఈ వివాదాలను పరిష్కరించడంతోపాటు... శతాబ్ద కాలం నుంచి వివాదంలో ఉన్న భూ సమస్యలను సైతం పరిష్కరిస్తున్నామని చెప్పారు. దీంట్లో భాగంగా ఇప్పటి వరకు 232 సుదీర్ఘ మిగతాది 2లో

# గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్

● స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన షర్మిల ● కమిటీలో రుద్రరాజు, పల్లంరాజు, కృపారాణి, తులసిరెడ్డి తదితర నేతలు ● గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రచించాలని దిశానిర్దేశం

మిగతాది 2లో



# నేతన్న భరోసాకు కీలక మినహాయింపు

ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రకాల పెన్షన్లు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల ఏడో తేదీ నుంచి వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, చేనేత సహా అన్ని రకాల పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేతన్న భరోసా పెన్షన్ కు దరఖాస్తు చేస్తుకుంటున్న నేతన్నలకు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన తీవ్ర ప్రతిబంధకంగా మారింది. మాస్టర్ వీవర్ దగ్గర పనిచేసే చేనేతలకు వ్యక్తిగతంగానే వేతనాలు చెల్లిస్తూ వస్తుంటారు. అటువంటి సమయంలో బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన పెట్టడంతో చేనేతలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇదే విషయమై పలువురు నేతన్నలు, చేనేత సంఘాల ప్రతినిధులు మంత్రి సవిత దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. తక్షణమే ఆమె స్పందించి, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి చేనేతల సమస్యను తీసుకెళ్లారు. బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధనను సడలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో, అర్హులైన చేనేతలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేసే అవకాశం కలిగిందని మంత్రి సవిత తెలిపారు. నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఆయా జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్లు లేకున్నా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది నేతన్నలకు ఉపశమనం కలగనుందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మందికిపైగా నేతన్నలకు నేతన్న భరోసా పెన్షన్ పథకం కింద రూ.4 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం కింద ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి సవిత గుర్తు చేశారు

# దస్త్రాల పరిష్కారంలో జాప్యం వద్దు... వేగం పెంచాలి

స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు




దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులను ప్రశంసించిన సీఎం.. గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల సమయం తీసుకుంటున్న మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుకు కొందరు అధికారులు హాజరుకాకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరుపై వివరణ తీసుకోవాలని సీఎస్ సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. ఐఏఎస్ అధికారుల 360 డిగ్రీల నివేదికను కూడా అందరి అభిప్రాయాలు తీసుకుని తయారు చేస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ వచ్చినప్పుడే పనితీరును సవరించుకోగలమని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఇక ఆన్‌లైన్ ద్వారానే ఫైళ్లను నిర్వహించాలని, ఇందుకు నెల రోజుల గడువు ఇస్తున్నామని తెలిపారు. మాన్యువల్ ఫైళ్లు నడిపితే ఇకపై తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. మాన్యువల్ ఫైళ్ల నిర్వహణపై నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ.. ఈ అంశంపై మంత్రులు కూడా దృష్టి పెట్టాలని సూచించారు.



లిగ్రామాలకు వెళ్లండి...సమస్యలు పరిష్కరించండిలి

కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పాలనలో టెక్నాలజీ, పాజిటివ్ పర్సెప్షన్ అంశాలపై సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. "పీజీఆర్ఎస్ దరఖాస్తులను ప్రజలకు సంతృప్తి కలిగేలా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు, మండల స్థాయిలో అధికారులు నాలుగు సార్లు గ్రామాలకు వెళ్తే చాలా సమస్యలు పరిష్కారమవుతాయి. ఇకపై ఈ పర్యటనల వివరాలను కూడా ఇవ్వాలి. మున్సిపాలిటీల్లోనూ ఇదే ప్రక్రియ జరగాలి. ప్రతి సోమవారం ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి అంశాలను సమీక్షిస్తున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు.

లిఅన్ని శాఖల్లో టెక్నాలజీ వినియోగంలి

"ప్రభుత్వ శాఖలన్నీ టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తో పనిచేయాలి. అన్ని రంగాల్లోనూ డీప్‌టెక్‌ను అమలు చేయాలి. దాని ద్వారా అదనపు అభివృద్ధిని సాధించేందుకు అవకాశం ఉంటుంది. టెక్నాలజీతో రెవెన్యూ పెంచుకోవచ్చు. సంపద సృష్టించేలా ప్రణాళికలు సిద్ధం చేయవచ్చు. డేటా లేక్‌లో కచ్చితమైన సమాచారాన్ని ఉంచేలా చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం ప్రత్యేకంగా విధి విధానాలు రూపొందించాలి. డేటా లేక్‌లో ఉన్న సమాచారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుంటే సత్వర నిర్ణయాలు తీసుకోవచ్చు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ విభాగాల్లో ఏఐ స్టాక్ టెక్నాలజీని వినియోగించాలి. జీఎస్టీలో ఏఐ స్టాక్ వినియోగం ద్వారా ఫలితాలు వస్తున్నాయి. పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల్లో కూడా లీగల్ ఏఐ స్టాక్‌ను వినియోగించాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

**సమస్యల్లేని సమాజం కోసం పనిచేయాలి**

"సమస్యలు లేని సమాజం కోసం అందరూ పనిచేయాలి. ప్రతి జిల్లాకు వచ్చినప్పుడు వివిధ పౌరసేవలపై వ్యక్తమవుతున్న ప్రజాభిప్రాయాన్ని సభల్లోనే చదివి వినిపిస్తున్నాను. ప్రభుత్వం అందించే సేవలతో పాటు సంక్షేమ పథకాలపై కూడా ప్రజల్లో సానుకూలత వ్యక్తం కావాలి. లోటుపాట్లను సవరించుకోవడం ద్వారా మరింత సమర్థంగా సేవలు, సంక్షేమ పథకాలను అందించే అవకాశం ఉంటుంది. ప్రజల కోసం స్కీంలను అందుబాటులోకి తీసుకురావడం, పాలసీలను రూపొందించడంతో పాటు వాటిని సులభంగా ప్రజలకు అందించేలా చేసినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. ప్రజల్లో పరిపాలన పట్ల సానుకూల ధోరణి వ్యక్తమయ్యేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. సరిగా పనిచేయని వారిని పక్కన పెట్టి, పనిచేసే వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**స్వర్ణ వార్డు, గ్రామ కార్యాలయాల్లో సిబ్బంది రేషనలైజేషన్**

"స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయాలకు ఒక్కో ఈవీ సైకిల్ ఇవ్వాలి. స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయాల్లో ఒక్కో ఉద్యోగికి ఒక్కో బాధ్యత మాత్రమే అప్పగించాలనే విధానం కష్టసాధ్యమైంది. కొంతమందిపై ఎక్కువ పని భారం ఉంటే.. మరికొందరికి చాలా తక్కువ పని ఉంటోంది. దీన్ని సరిచేసి రేషనలైజ్ చేయాలి. పనిభారం పెంచకుండా వివిధ బాధ్యతలను అప్పగించేలా చూడాలి. ప్రతి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బంది విధుల స్పష్టత కోసం జాబ్ ఛార్ట్ సిద్ధం చేయాలి" అని సీఎం ఆదేశించారు

# శతాబ్దం కాలం నాటి భూ సమస్యలూ పరిష్కరిస్తున్నాం

ఈ వివాదాలను పరిష్కరించడంతోపాటు... శతాబ్ద కాలం నుంచి వివాదంలో ఉన్న భూ సమస్యలను సైతం పరిష్కరిస్తున్నామని చెప్పారు. దీంట్లో భాగంగా ఇప్పటి వరకు 232 సుదీర్ఘ కాలం పెండింగులో ఉన్న భూ వివాదాలను క్లియర్ చేశామని.. వీటి విలువ సుమారు రూ. 5 వేల కోట్లు ఉంటాయని.. మొత్తంగా సుదీర్ఘంగా వివాదంలో ఉన్న 31 వేల ఎకరాలకు విముక్తి కల్పించామని సీఎం చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జరిగిన 8వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున రెవెన్యూ, విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పురపాలక, విద్యుత్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'వివిధ జిల్లాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోండి. అంబాజీపేటలో గ్రౌండ్ రెంట్ భూముల అంశం 120 ఏళ్ల కాలం నాటి సమస్య. అలాంటి సమస్యను పరిష్కరించగలిగాం. ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలి. ఈ వ్యవహారాల్లో ఎక్కడా అవినీతి లేకుండా భూ సమస్యల్ని పరిష్కరించాలి. మంత్రులు, అధికారులు కూడా ఈ సమస్యల్ని పరిష్కరించిన విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. రీసర్వే ప్రక్రియ పూర్తైన భూములకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రత కల్పించాలి. నవంబరు 1 తేదీ నుంచి రియల్ టైమ్ లో ఇంటిగ్రేషన్ చేయండి. రెవెన్యూ సమస్యల పరిష్కారం... ప్రభుత్వం తీసుకుంటున్న పాలసీల గురించి ప్రజలకు వివరించాలి.'అని చెప్పారు.

"రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో యువత ఉంటారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించటం నిరంతర ప్రక్రియ. పీఎం సేతు కార్యక్రమాన్ని విశాఖతో పాటు ఇతర ప్రాంతాలకూ విస్తరించి యువతకు మరిన్ని నైపుణ్యాలు కల్పించాలి. పరిశ్రమలు నుంచి సీఎస్ఆర్ నిధులతోనూ ఈ నైపుణ్యాలను కల్పించే అంశాన్ని పరిశీలించండి. ఏపీకి వచ్చే పరిశ్రమల్లో నైపుణ్యం ఉన్న మన యువతే ఉద్యోగాలు పొందేలా కార్యాచరణ చేపట్టాలి. నియోజకవర్గాల వారీగా జాబ్ ఫెయిర్లు నిర్వహించాలి. ఇప్పటి వరకూ 4.98 లక్షల మంది యువత నైపుణ్యం పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. నైపుణ్య కల్పనపై ప్రజల్లో కూడా విస్తృత అవగాహన కల్పించాలి. స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన జరగాలంటే వారికి నైపుణ్యాల్ని పెంచాల్సిన అవసరం ఉంది. నైపుణ్యాభివృద్ధి విషయంలో యువతకు ఎలాంటి నైపుణ్యాలు అవసరమో గుర్తించాలి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలతో పాటు పరిశ్రమల్ని కూడా అనుసంధానించి అవసరమైన నైపుణ్యాలను పొందేలా చూడాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పైనా విద్యార్థులకు నైపుణ్యం సాధించేలా చూడాలి. 2027 నాటికి అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా వందశాతం అక్షరాస్యతను సాధించాలి. స్కూల్ బిల్డింగ్ సేఫ్టీపై ఆడిటింగ్ నిర్వహించి వాటిని సురక్షితంగా మార్చేలా చర్యలు చేపట్టాలి. లిటరేట్ లెర్న్ డ్ స్టేట్ గా ఏపీ మారాలి. స్వచ్ఛవాయు సర్వేక్షణ్ లో గుంటూరుకు జాతీయ స్థాయిలో రెండో స్థానం. నేషనల్ క్లీన్ ఎయిర్ సిటీస్ గా గుంటూరు, విజయవాడలోని వార్డులకు అవార్డులు వచ్చాయి. రూ. 1.05 కోట్ల నగదు ప్రోత్సాహంతో పాటు... జాతీయ స్థాయిలో 5 అవార్డులు ఈ ఏడాది ఏపీలోని నగరాలు దక్కించుకున్నాయి. గుంటూరు, ఏలూరు, విజయనగరం, విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, చిత్తూరు నగరాల్లో అత్యుత్తమ పని తీరు ఉంది. ప్రతీ నెలా ఒక రోజు సంజీవని కార్యక్రమం ద్వారా వైద్యారోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయికి వెళ్తున్నాను. ప్రజల ఆరోగ్యం అన్నది అత్యంత ముఖ్యమైన అంశం. టెక్నాలజీ ఇంటిగ్రేట్ చేసి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.

లివిద్యుత్ డిమాండ్ తీర్చేలా ప్రత్యామ్నాయ పద్ధతులులి

"జిల్లా కలెక్టర్లు సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. సూర్యఘర్ పథకం ద్వారా ఎంత ఎక్కువ ఇన్ స్టలేషన్లు జరిగితే.. విద్యుత్ ఉత్పత్తిపై అంత ఒత్తిడి తగ్గుతుంది. కేంద్రం అందిస్తున్న ఈ పథకం ద్వారా సబ్సిడీలు ఇస్తున్నారు. ఈ సబ్సిడీలను ప్రజలకు అందేలా చేయాలి. పీఎం కుసుమ్ కింద కూడా వ్యవసాయ కనెక్షన్లకు సౌరవిద్యుత్ ఏర్పాటు చేయండి. పాఠశాల భవనాలపై సౌర విద్యుత్ ప్యానెళ్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలి. 28 జిల్లాల్లో 2932 భవనాలపై 47 మెగావాట్ల సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు చేయండి. జిల్లాల కలెక్టర్లు ఇంటింటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సహకరించాలి. విద్యుత్ డిమాండ్ ను తీర్చేలా పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సహా వివిధ ప్రత్యామ్నాయాలకు వెళ్తున్నాం. ప్రతీ ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి జరిగితే సరఫరా, పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. 2025-26 ఏడాదిలో సగటు విద్యుత్ కొనుగోలు ధర యూనిట్ కు రూ.4.97కి తగ్గించాం. ప్రతీ యూనిట్ కు రూ.0.23 పైసల మేర పొదుపు చేయగలుగుతున్నాం. గడచిన రెండేళ్లుగా విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి టారిఫ్ పెంచలేదు."అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు

# మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ఆ రోజే ?

బీసీ రిజర్వేషన్ల మీద అలాగే సర్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత వచ్చే కొత్త ఓటర్ల జాబితాను తీసుకుని ఎన్నికలు జరపాలని వేసిన పిటిషన్ల మీద కోర్టులో ఏ రకమైన తీర్పు వస్తుంది అన్నది ఉంది. అయితే ఈ కేసులు అనీ ఈ నెలాఖరులోగా ఒక కొలిక్కి వస్తాయని అంటున్నారు. అందుకే అక్టోబర్ లో మున్సిపల్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఎన్నికల సంఘం కసరత్తుని ముమ్మరం చేసింది అని అంటున్నారు. కొత్త పెన్షన్లను ఇచ్చేస్తూ : ఇక ఏపీలో కొత్త పెన్షన్లు అక్టోబర్ 1న ఇచ్చే సామాజిక పెన్షన్ లతో కలిపి ఇస్తారని అంటున్నారు. ఏపీ మొత్తంగా కొత్తగా మూడు లక్షల దాకా పెన్షన్లు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుతం వాటికి సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ ప్రక్రియ అంతా ఈ నెలాఖరుతో పూర్తి అయి అర్హుల జాబితాని తీసుకుని ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇస్తుంది అని అంటున్నారు. ఇక అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి ఉంటుంది. దాంతో 3న లేదా 4వ తేదీన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంటుందని అంటున్నారు. కొత్త పెన్షన్లు మరో మూడు లక్షలను ఇవ్వడం ద్వారా కూటమి ప్రభుత్వం సంక్షేమంలో మరో అడుగు ముందుకు వేసినట్లుగా భావిస్తోంది. ఆ విధంగా స్థానిక ఎన్నికల్లో అది సానుకూలం అవుతుందని కూడా భావిస్తోంది. పదిహేను రోజులలోనే : ఇక మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను తీసుకుంటే మొత్తం 15 రోజుల వ్యవధిలోనే పూర్తి చేయాలని ప్రభుత్వం పట్టుదలగా ఉంది. నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలవుతుంది. ఆ తరువాత నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ వరసగా తొలి వారంలో జరిగిపోతాయి. ఆ తరువాత మలి వారం అంతా ఎన్నికల ప్రచారానికి ఉంటుంది అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే అక్టోబర్ 17 లేదా 18 తేదీల్లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పూర్తి చేయాలని పట్టుదలగా రాష్ట్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తోంది అని అంటున్నారు. ఎన్నికల సమరమే : ఇదిలా ఉంటే ఏపీలో మొత్తం 17 దాకా కార్పోరేషన్లు అలాగే 100 పట్టణ స్థానిక సంస్థలకు మునిసిపాలిటీలకు ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. ఇందులో ఇప్పటికే గడువు ముగిసిన 87 పురపాలక సంస్థలతో పాటు 2026 నవంబర్ నాటికి గడువు ముగియనున్న మరో 13 సంస్థలు ఉన్నాయి. కోర్టు కేసులు న్యాయపరమైన చిక్కులు ఉన్న మిగిలిన 23 స్థానిక సంస్థల ఎన్నికలను తదుపరి దశలో చేపట్టనున్నారని చెబుతున్నారు. మున్సిపల్ చట్టాల సవరణ ప్రకారం ఈసారి మేయర్లు, మున్సిపల్ నగర పంచాయతీ చైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకుంటారు. డిప్యూటీ మేయర్, వైస్ చైర్‌పర్సన్ పదవులను మాత్రం పరోక్ష పద్ధతిలోనే భర్తీ చేస్తారు.

# గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుకోవడమే లక్ష్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. స్థానిక పోరులో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని వేగవంతం చేయడం కోసం 8 మంది సీనియర్ నాయకులతో కూడిన 'రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ'ని ఆమె ఏర్పాటు చేశారు. ఈ అత్యున్నత కమిటీకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మానిటరింగ్ కమిటీలో మాజీ కేంద్ర మంత్రులు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించారు. కమిటీ కన్వీనర్‌గా మాజీ కేంద్ర మంత్రి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సభ్యులుగా సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాజ్యసభ మాజీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డిని నియమించారు. వీరితో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా నిర్వహణ, ఎన్నికల సమన్వయ ఇన్చార్జి బాధ్యతలను నెల్లూరు డీసీసీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని మానిటరింగ్ కమిటీకి షర్మిల స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధివిధానాల ఖరారు, గెలుపు గుర్రాలైన అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాల బాధ్యతలను ఈ కమిటీయే చూస్తుందని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మానిటరింగ్ కమిటీతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

(మొదటి పేజీ తరువాయి)

స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో సముద్ర వాణిజ్యానికి, సరఫరా వ్యవస్థలకు (సప్లై చైన్స్) ఎదురవుతున్న అంతరాయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షితమైన, పటిష్ఠమైన సరఫరా గొలుసులకు, నౌకాయాన స్వేచ్ఛకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్'లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి ప్రాధాన్యం దినదినాభివృద్ధి చెందుతోందని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభాలో 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతానికి పైగా వాటాను బ్రిక్స్ దేశాలు కలిగి ఉన్నాయని వివరించారు. ప్రపంచ జీడీపీ సుమారు 2.5 రెట్లు వృద్ధి చెందగా, బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ ఏకంగా 4.5 రెట్లు పెరిగిందని, ఇది ప్రపంచ సగటు వృద్ధి కన్నా దాదాపు రెట్టింపు అని వెల్లడించారు. బ్రిక్స్ దేశాలు సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారుతున్నాయని ప్రధాని ప్రశంసించారు. ఈ ఆర్థిక శక్తిని ప్రపంచానికి మేలు చేకూర్చే ఆచరణాత్మక పరిష్కారాలుగా మలచాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బ్రిక్స్ సభ్య దేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య భాగస్వామ్యాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లలో ఇదే అతిపెద్దదని, దీనికి భారత్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.ం

# పుతిన్‌తో మోదీ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, పుతిన్‌కు ఒక విశిష్టమైన సాంస్కృతిక కానుకను అందజేశారు. ప్రాచీన తమిళ సాహిత్య గ్రంథమైన 'తిరుక్కురళ్' రష్యన్ అనువాద ప్రతిని ఆయనకు బహూకరించారు. సమావేశం సందర్భంగా ఇరువురు నేతలు ఎంతో ఆత్మీయంగా పలకరించుకున్నారు. పరస్పరం కరచాలనం చేసుకుని, ఆలింగనం చేసుకున్నారు. ఈ భేటీలో పలు అంతర్జాతీయ, ద్వైపాక్షిక అంశాలపై వారు కూలంకషంగా చర్చించినట్లు సమాచారం.

ఏమిటీ తిరుక్కురళ్?

ప్రధాని మోదీ బహూకరించిన 'తిరుక్కురళ్' తమిళ సాహిత్యంలో అత్యంత ప్రాముఖ్య, గౌరవం పొందిన గ్రంథాల్లో ఒకటి. దీనిని సుప్రసిద్ధ కవి, తత్వవేత్త తిరువళ్లువర్ రచించారు. ఇందులో నీతి, నైతికత, ప్రేమ, సంపద, పాలన, మానవ ప్రవర్తన వంటి అనేక అంశాలపై 1,330 పద్యాలు ఉన్నాయి. ఈ గ్రంథం అర్థవంతమైన, నైతిక జీవితాన్ని ఎలా గడపాలో తెలియజేసే మార్గదర్శిగా ప్రసిద్ధి చెందింది. ఇందులోని అంశాలు సార్వత్రికమైనవి కావడంతో, భాష, సంస్కృతి, దేశాల సరిహద్దులను దాటి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందింది. ఇప్పటికే అనేక ప్రపంచ భాషల్లోకి అనువదించబడిన ఈ గ్రంథం రష్యన్ అనువాదాన్ని పుతిన్‌కు అందించడం ద్వారా, విశ్వమానవ విలువలను చాటిచెప్పే భారతీయ సాహిత్య వారసత్వాన్ని నరేంద్ర మోదీ ఆయనకు పరిచయం చేసినట్టయింది.

# విద్యే జీవితాన్ని మారుస్తుంది.. అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందన్నారు. అక్షరం ఒక్కటే మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నామని అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేందుకు ప్రత్యేక విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కేశవరావు కమిటీని నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 28,163 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వివరించారు. వీరికి 1.57 లక్షల మంది సిబ్బంది సేవలు అందిస్తున్నారని చెప్పారు. జెన్ జీతో పాటు జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాల భవిష్యత్తును తరగతి గదుల్లోనే తీర్చిదిద్దుతామని అన్నారు. ఉపాధ్యాయుల నియామకంలో తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో 7,857 మంది టీచర్లను మాత్రమే నియమించిందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని వెల్లడించారు. ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా 55 రోజుల్లో 10,600 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించామని తెలిపారు. రైట్ టు ఎడ్యుకేషన్ ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి, తెలంగాణలో 17 మందికే ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వివరించారు. విద్యా రంగానికి గతంలో తగ్గుతూ వచ్చిన బడ్జెట్ కేటాయింపులను తమ ప్రభుత్వం పెంచుతోందని సీఎం చెప్పారు. అసెంబ్లీ సభ్యులు ఇచ్చిన సూచనలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణ విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యమన్నారు. దేశంలో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలకు పునాదులు వేసిన పండిట్ నెహ్రూ ఆలోచనలతో ముందుకు సాగుతామని తెలిపారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# 22ఏ నుంచి సామాన్యుల భూములు తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు.

# అప్రమత్తతే మనకు రక్షణ

మహానంది, పల్లె వెలుగు  మన అప్రమత్తతే మనకు రక్షణ అని, తెలియని వ్యక్తులతో



జాగ్రత్తగా ఉండాలని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్లు డివన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినిలకు ఆత్మరక్షణ పద్ధతులు, శక్తి యాప్, నో టచ్, సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు సురక్షితంగా జీవించాలంటే, ఆత్మ రక్షణ విద్యలు తప్పక తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్టీ ఆన్స్ మానసిక వికలాంగుల కేంద్రంలో

# అన్నదాన కార్యక్రమం





మహానంది, పల్లె వెలుగు  మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలోని ఎస్టీ ఆన్స్ మానసిక వికలాంగుల కేంద్రంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ పిఎన్ఎస్ రాయుడు తండ్రి పసుపుల నాగన్న వర్ధంతి సందర్భంగా విద్యార్థుల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఆయన మాట్లాడారు.. పదిమందికి ఆకలికి తీర్చినప్పుడే మనసుకి ఎంతో తృప్తినిస్తుందన్నారు. అన్ని దానాల్లో కెల్లా  అన్నదానం మహాదానమని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు పై అవగాహన



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 11 : బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కుష్టు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు సబిత భావన రెడ్డిలు మాట్లాడుతూ, చర్మంపై పాలిపోయిన లేదా రాగిరంగం మచ్చలు ఏర్పడటం,ఆ మచ్చలపై స్పర్శ లేకపోవడం,నొప్పి తెలియకపోవడం, చేతులు కాళ్లలో తిమ్మిర్లు, కండరాలలో బలహీనత చర్మం దళసరిగ మారడం వంటి లక్షణాలు ఉంటాయని పేర్కొన్నారు. కుష్టు అంటువ్యాధి కాదని ప్రజలు దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు వైద్యాధికారులు  పరీక్షలు నిర్వహించారు. ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి 525 మంది ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. కుష్టు వ్యాధికి సంబంధించి ఎలాంటి లక్షణాలు ఉన్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరకు వచ్చి పరీక్షలు చేయించు కోవాలని వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ లక్ష్మీదేవి హెల్త్ సూపర్వైజర్ రవికుమార్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మూలపెద్దమ్మకు పూజలు



పెద్దమ్మకు చీరెసారె సమర్పిస్తున్న ఎపీడీఓ

దొర్నిపాడు సెప్టెంబర్ 11 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో వెలసిన మూల పెద్దమ్మ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం పురస్కరించుకోని ఎంపీడీఓ సావిత్రిఅమ్మవారినిదర్శించుకున్నారు. అనంతరం 2.75 గ్రాముల వెండి గొలుసు, చీరసారె అమ్మవారికి సమర్పించి పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఆలయ మర్యాదల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### రాష్ట్రంలో కరువు మండలాలు ప్రకటించి కరువు

# సహాయక చర్యలు  చేపట్టాలి.

**నంద్యాల జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యేక కరువు ప్యాకేజీను విడుదల చేయాలి-**






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత తీవ్ర వర్షాభావ పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్రానికి ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీని విడుదల చేయాలని, కరువు పరిశీలనకు వెంటనే కేంద్రం ప్రతినిధి బృందాన్ని పంపాలని, నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి గతంలో ప్రకటించిన కరువు మండలాలకు కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని, వర్షాభావ కారణంగా పంటలు సాగు చేయకపోయిన రైతాంగానికి జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని కోరారు . వ్యవసాయ కూలీలకు 700 రూపాయలు వేతనం చెల్లించాలని, చేతివృత్తుదారులకు సబ్సిడీ కూడిన రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంగం బికేఎంయు చేతివృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో  కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ రాము నాయక్ కి డిమాండ్ తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది . కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైశాఖ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, చేతి వృత్తిదారుల  సమాఖ్య ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ
రాష్ట్రంలో తీవ్రమైన కరువు ప్రభావంతో రైతులు ఖరీఫ్ పై ఆశలు వదులు కుంటున్నారనన్నారు. జాతీయ స్థాయిలో 14 శాతం లోటు, రాష్ట్రాల్లోను 16 వర్షపాతం నమోదు కాగా.ఏపీలో మాత్రం రికార్డు స్థాయిలో 54.73 శాతంగా నమోదైందన్నారు.దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లోను లేనివిధంగా ఏపీలో 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రిజర్వాయర్లు అడుగంటడంతో రైతులు కోలుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఖరీఫ్ లో 77.50 లక్షల ఎకరాలకు గాను ఇప్పటివరకు 52.84 లక్షల ఎకరాల్లో వేశారన్నారు. వేసిన పంటలు కూడా ఎండిపోతున్నాయని రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రైతాంగం నష్టపోయారని ధ్వజమెత్తారు.
కరువు మండలాల్లో రైతాంగం  రుణమాఫీతో పాటు వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావిత గ్రామాల్లో పశువులకు ఉచితంగా పశుగ్రాసం,దానా మరియు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు నివారించేందుకు తక్షణమే ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున ప్రారంభించి, ప్రతి కుటుంబానికి తగినంత పని కల్పించాలని, రోజువారి వేతనం రూ.700లు నిర్ణయించాలని కోరారు. చేతివృత్తిదారులు తీసుకున్న అన్ని రకాల రుణాలు రద్దుచేసి వారి జీవనోపాధిని పునర్దరించేందుకు సబ్సిడీతో కూడిన కొత్త రుణాలు అందించాలని కరువు ప్రభావిత మండలాల్లో విద్యార్థిని,విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను మాఫీ చేయాలని,వారి చదవులు మధ్యలో ఆగిపోకుండా ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాల ని కరువు ప్రభావిత రైతులు,కౌలురైతుల వ్యవసాయ కార్మికులకు,చేతివృత్తిదారులకు నెలకు రూ.10వేలు చొప్పున కరువు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ యువతకు స్థానికంగా ఉపాధి కల్పించేందుకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఆహారశుద్ధి పరిశ్రమలను, గ్రామీణ ఆధార చిన్న తరహా పరిశ్రమలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, ఏ. ధనుంజయుడు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, పట్టణ నాయకురాలు సరోజమ్మ, ఇన్సాఫ్ పట్టణ నాయకులు ఎస్ కలాం , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి మధు, పాములేటి. ఆచారి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**-కర్నూలు మాధవీ నగర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 'గ్రీవెన్స్ డే'**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తుందని పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు  గౌరు చరితారెడ్డి స్పష్టం చేశారు. కర్నూలులోని మాధవీ నగర్లో గల క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేకంగా 'గ్రీవెన్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్థానికుల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించిన చరితారెడ్డి, ప్రతి ఒక్కరి సమస్యను అడిగి తెలుసుకున్నారు.


అనంతరం ఆమె మాట్లాడుతూ... తక్షణ



పరిష్కారం సాధ్యమైన అర్జీలపై వెంటనే స్పందించి, అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన అవసరమైన ఇతర సమస్యలను నిర్దేశిత కాలవ్యవది లోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పూర్తి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# భూ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**ఓర్వకల్లులో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం**
**పుడిచెర్ల రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**
**ఎన్.కొంతలపాడు సుంకులమ్మ ఆలయానికి 20 సెంట్ల స్థలం కేటాయింపు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రైతుల భూ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తోందని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు  గౌరు చరితారెడ్డి స్పష్టం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన "మీ భూమి--మీ హక్కు" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓర్వకల్లు మండలం పుడిచెర్ల గ్రామానికి చెందిన రైతులకు అధికారిక రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రైతుల భూములకు పూర్తి భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, భూ వివాదాలకు తావులేకుండా పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందిస్తున్నామని తెలిపారు.
అదేవిధంగా మండలంలోని ఎన్.కొంతలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సుంకులమ్మ అమ్మవారి దేవాలయానికి ప్రభుత్వం తరపున 20 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. ఇందుకు సంబంధించిన అధికారిక మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, తహసీల్దార్ కలిసి గ్రామస్తులకు అందజేశారు. దైవకార్యానికి స్థలం



మంజూరు కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# శతాబ్ద కాలం నాటి భూ సమస్యలకూ పరిష్కారం

- రూ.5 వేల కోట్ల విలువైన 31 వేల ఎకరాలకు వివాదాల నుంచి విముక్తి
- ఏపీ యువతకే పరిశ్రమల్లో ఉద్యోగాలు దక్కేలా నైపుణ్య శిక్షణ
- 'పీఎం సూర్యఘర్'ను కలెక్టర్లు సద్వినియోగం చేసుకోవాలి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలోని భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజు సదస్సులో రెవెన్యూ, విద్య, వైద్యం, విద్యుత్, మున్సిపల్, నైపుణ్యాభివృద్ధి శాఖలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... గత ప్రభుత్వ నిర్వాకం వల్ల తీవ్ర జటిలంగా మారిన భూ వివాదాలతో పాటు శతాబ్ద కాలం నాటి సమస్యలను కూడా తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందని తెలిపారు. అంబాజీపేటలో 120 ఏళ్ల నాటి 'గ్రౌండ్ రెంట్' సమస్యను సమర్థవంతంగా పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటివరకు దాదాపు రూ.5,000 కోట్ల విలువైన 31 వేల ఎకరాలకు సంబంధించి 232 దీర్ఘకాలిక వివాదాలను క్లియర్ చేసినట్లు వెల్లడించారు. రీసర్వే పూర్తయిన భూములకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో పటిష్ట భద్రత కల్పించాలని, నవంబర్ 1 నుంచి రియల్ టైమ్ ఇంటిగ్రేషన్ పూర్తి





చేసి, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించాలని కలెక్టర్లను ఆదేశించారు.

**స్థానిక యువతకే కొలువులు: నైపుణ్యాభివృద్ధి నిరంతర ప్రక్రియ**

రాష్ట్రానికి తరలివచ్చే పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగాలు దక్కేలా నైపుణ్య శిక్షణను నిరంతర ప్రక్రియగా మార్చాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను పరిశ్రమలతో అనుసంధానించాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులకు పట్టు సాధించేలా చేయాలని దిశానిర్దేశం చేశారు. 'పీఎం సేతు' కార్యక్రమాన్ని విశాఖతో పాటు ఇతర ప్రాంతాలకూ విస్తరించాలని, నియోజకవర్గాల వారీగా జాబ్ మేళాలు నిర్వహించాలని సూచించారు. ఇప్పటివరకు 4.98 లక్షల మంది యువత 'నైపుణ్యం' పోర్టల్‌లో నమోదయ్యారని వెల్లడించారు. 2027 నాటికి 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యత సాధించాలని, విద్యాసంస్థల భవనాలపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛవాయు సర్వేక్షణ్‌లో గుంటూరు జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించడం, ఏపీ నగరాలు 5 జాతీయ అవార్డులు కైవసం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.

**రూఫ్‌టాప్ సోలార్‌తో విద్యుత్ భద్రత**

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేందుకు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుంటూ 'పీఎం సూర్యఘర్', వ్యవసాయ రంగానికి 'పీఎం కుసుమ్' పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పాఠశాలలతో పాటు 28 జిల్లాల్లోని 2,932 ప్రభుత్వ భవనాలపై 47 మెగావాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్లను వేగంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గృహ వినియోగదారులు సోలార్ విధానాన్ని అందిపుచ్చుకుంటే సరఫరా, పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తున్నామని, సగటు విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించి యూనిట్‌కు 23 పైసల మేర ఆదా చేయగలుగుతున్నామని, రెండేళ్లుగా ఛార్జీలు పెంచకుండా వినియోగదారులకు ఉపశమనం కల్పించామని సీఎం చంద్రబాబు వివరించారు.


---

# దివ్యాంగులకు కొత్త పెన్షన్ల కోసం

## ప్రత్యేక కౌంటర్లు, మౌలిక సదుపాయాలు కల్పించి, గడువు పెంచాలి.

**డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. దివ్యాంగుల కొత్త పెన్షన్ల కోసం ప్రత్యేక కౌంటర్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ వ్యవస్థా అధ్యక్షులు డిపి మస్తాన్వలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ ఏపీ వినతి గత నాలుగు సంవత్సరాల నుండి కొత్త పింఛన్లు ఇవ్వకపోవడంతో కూటమి ప్రభుత్వము ఈనెల 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు గడువు పెడితే అందులో 3 రోజులు రెండవ శనివారము ఆదివారము సోమవారము వినాయక చవితి సెలవు దినాలు ఉన్నాయని తెలిపారు. నిబంధనల ప్రకారము అవసరమైన ధ్రువపత్రాలను సమకూర్చుకోవడంలో దివ్యాంగుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెన్షన్ల దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గడువును ఈ నెల 30 వ తారీకు వరకు పెంచాలని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి. మస్తాన్ వలి కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నంద్యాల పట్టణంలో కొన్నిచోట్ల సచివాలయాలు మొదటి అంతస్తుల పైన ఉండడం వలన దివ్యాంగులు పెన్షన్లు అప్లై చేసుకొనడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు.. సచివాలయాలలో అన్ని కేటగిరికి సంబంధించిన పెన్షన్ దారులు అప్లై చేసుకొనుటకు వస్తుండడంతో అర్హులైన దివ్యాంగులు పెన్షన్ అప్లై చేసుకోవడంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆర్ పి డబ్ల్యు డి 2016 దివ్యాంగుల హక్కుల




చట్టం ప్రకారం దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లోనే సరైన వసతులను కల్పించి,ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొన్ని సదరం సర్టిఫికెట్లలో దివ్యాంగుల పేర్లు తప్పులు గా ఉండడం వలన, వారి కుటుంబ సభ్యులలో ఇల్లు పొలము కారు వంటివి ఉండడం వలన మిస్ మ్యాచింగ్, సర్వర్ లు పని చేయక ఆన్లైన్ సేవలు ముందుకు వెళ్లడం లేనందున గడువును పెంచాలని డిపి మస్తాన్ వలి డిమాండ్ చేశారు.. ఈ విషయం పైన నంద్యాల కలెక్టరేట్లో ఉన్న డిఆర్ఓ ఆఫీసు ముందర నిరసన తెలియజేసి అనంతరం డిఆర్ఓ రాము నాయక్ కి మెమరాండం అందించడం జరిగినది. స్పందించిన డిఆర్ఓ రాము నాయక్ ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, డిజేబుల్ రైట్స్ అసోసియేషన్ ఏపీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్ ,సభ్యులు నబి రసూల్, వినోద్, రామ పుల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 11: విద్యుత్ సరఫరా లో ఏర్పడుతున్న అంతరాయాన్ని గుర్తించి వినియోగదారులు సహకరించాలని బండి ఆత్మకూరు మండల విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి విజ్ఞప్తి చేశారు. గ్రిడ్ లో అధిక భారం పడటం వల్ల విద్యుత్తు భద్రతే ప్రధాన లక్ష్యంగా చేసుకొని ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరిట సరఫరాలో అంతరాయం ఏర్పడుతూ ఉందన్నారు. దీనివల్ల గ్రిడ్ సిద్ధాంతాన్ని కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యుత్ వాడకం అధికం కావడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నాయని అన్నారు. గ్రిడ్ పై విద్యుత్ వాడకం అధికమైన పరిస్థితుల్లో కొన్ని లైన్ల పై లోడును తగ్గించేందుకు ఎమర్జెన్సీ లోడు రిలీఫ్ ను ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. కొద్దిసేపటి అసౌకర్యానికి పెద్ద ఎత్తున సమస్యను నివారించేందుకు విద్యుత్ అధికారులు జాగ్రత్తలు వహించాల్సి వస్తుందని అన్నారు. బండి ఆత్మకూరు మండలంలో రోజుకు లక్ష 81 వేల యూనిట్లను వాడుకోవాల్సి ఉండగా, విద్యుత్ వాడకం అధికంగా వాడుతూ ఉండటం వల్ల ప్రస్తుతం రెండు లక్షల 17 వేల యూనిట్లను వినియోగదారులు సరఫరాను వినియోగించుకుంటున్నారని అన్నారు. వాడకం అధికం కావడం వల్ల తప్పని పరిస్థితుల్లో లోడ్ రిలీఫ్ ను ఇవ్వాల్సి వస్తుందని అన్నారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిన తర్వాత వినియోగదారులు వినియోగించుకునే రిఫ్రిజిరేటర్ కూలర్లు ఏసీలను వెంటనే ఆఫ్ చేసుకోవాలని అన్నారు. సరఫరా వచ్చిన పది నిమిషాలకు తిరిగి ఇళ్లలోని స్విచ్లను ఒక్కొక్కటిగా వేసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో సరఫరా ఒక్కసారిగా రావడం వల్ల ట్రాన్స్ఫార్మర్లలో లోడు పెరిగిపోయి వినియోగదారులు పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుందని ఏఈ కంబగిరి విజ్ఞప్తి చేశారు.



---

## శివాలయం పునః నిర్మాణం పనులను పరిశీలించిన ఎస్ఈ..

పాణ్యం సెప్టెంబర్ 11 పల్లె వెలుగు : మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన



ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను దేవాదాయ శాఖ తిరుపతి సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) ఎస్. సతీష్ శుక్రవారం పరిశీలించారు. సీజీఎఫ్ నిధులతో చేపడుతున్న నాగలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనుల పురోగతిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎస్ఈకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ఈతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ నిర్వాహకులు శేషవస్త్రాలు, శాలువాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం

మహానంది, పల్లె వెలుగు పర్యావరణ పరి రక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరు మట్టి గణపతిని





పూజించాలని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హైమావతి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో మహానంది డిఆర్ఓ సహకారంతో మహానంది గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు 300 మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడే మనిషికి , జీవజాతికి మనుగడ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి నిమజ్జనం చేయాలన్నారు. పర్యావరణం పై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం గణేష్ కేంద్ర సమితి గౌరవ అధ్యక్షుడు గద్వాల రామకృష్ణుడు, అధ్యక్షుడు భూమ సుబ్బరామయ్య, ప్రధాన కార్యదర్శి మురళి, గౌరవ సలహాదారులు శివ, కాశయ్య, ఉపాధ్యక్షుడు చక్రపాణి, రమణయ్య, రమేష్, మహేంద్ర, చందు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకు,కూరగాయలవంటిపౌష్టికాహారంతోనే ఆరోగ్యం



దొర్నిపాడు సెప్టెంబర్ 11 పల్లె వెలుగు న్యూస్ పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ,సూపర్వైజర్ ఆకుకూరలు ,కూరగాయల వంటి పౌష్టికాహారంతోనే మహిళలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ అన్నారు,బాలింతలు, గర్భిణీ మహిళలు తప్పని సరిగా ఆకుకూరలు, చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ సూచించారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో బాగంగా శుక్రవారం బుర్రారెడ్డిపల్లెలోని ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రంలో అదేవిధంగా దొర్లిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ రుహులఖాన్ మహిళలకు అవగాహనకల్పించారు. చిరుధాన్యాలు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసుల ఉపయోగాలను వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు వెకంటసుబ్బమ్మ, మంజుల, మహాలక్ష్మి, మాధవీ, తులశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం నందుఓటర్ల జాబితా ప్రదర్శన

**ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ, అధికారులు**

దొర్నిపాడు సెప్టెంబర్ 11 పల్లి వెలుగు న్యూస్ దొర్నిపాడుఎంపీడీవోకార్యాలయం ముందు శుక్రవారం ఎంపీడీవో సావిత్రి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబధించి తుది ఓటర్లజాబితాను ఎంపీడీఓ సావిత్రిప్రదర్శించారు. ఈసందర్భంగఆమెమాట్లాడుతూమండలంలో 20,459 ఓటర్లు ఉన్నట్లు వివరించారు. వీరిలో పురుషులు 10,170, మహిళలు 10,288, ట్రాన్స్ జెండర్ ఒకరు ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాపై ఎమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు శివప్రసాద్, చంద్రమౌళి, ఏఓ జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతిరాం విద్యార్థుల క్రీడా ప్రతిభ

**కరాటేలో గోల్డ్ మెడల్.. బాక్సింగ్‌లో సిల్వర్ మెడల్..**

పాణ్యం సెప్టెంబర్ 11 పల్లె వెలుగు : మండలం లోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల



విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. కర్నూలులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 6న నిర్వహించిన 13వ నేషనల్ లెవల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో తృతీయ సంవత్సరం సీఎస్ఈ -- ఏఐ ఎంఎల్ విద్యార్థి ఎస్. ఇర్ఫాన్ కేడెట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. కర్నూలుకు చెందిన కోచ్ జగదీష్ కుమార్ వద్ద ఇర్ఫాన్ కరాటేలో శిక్షణ పొందుతున్నారు. అదేవిధంగా,ఈ నెల 3న నంద్యాలలోని మధుమని ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఇంటర్‌జోన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్--2026లో తృతీయ సంవత్సరం సీఎస్ఈ -- ఏఐఎంఎల్ విద్యార్థి ఎస్.మహమ్మద్ అఫ్జల్ హుస్సేన్ యూత్ కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించారు. విద్యార్థుల విజయాలపై కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అభినందన సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం, సీఎస్ఈ -- ఏఐ ఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ జే. డేవిడ్ సుకీర్తి కుమార్, ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి తదితరులు విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు క్రీడా రంగంలోనూ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# నంద్యాలను కరవు జిల్లాగా ప్రకటించాలి: సీపీఐ

మహానంది, పల్లె వెలుగు  నంద్యాల జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్



రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న,జిల్లా సహాయ కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మహానంది తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ సుబ్బారావుకు సీపీఐ మండల కార్యదర్శి సామెల్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ..2026 రైతులకు రావాల్సిన ఇన్పుట్ సబ్సిడీ రూ.57.30 కోట్లను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.  50 ఏళ్లు నిండిన రైతులకు రూ.10 వేల పెన్షన్ అందించాలన్నారు. ఖరీఫ్ లో తీసుకున్న పంట రుణాలను వెంటనే మాఫీ చేసి, రబీ కి కొత్త రుణాలు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించి రోజుకు రూ.700  ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షుడు  వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు రాజేశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి దస్తగిరి వలి,బి కే యం యు మండల కార్యదర్శి లక్ష్మణ్, లక్ష్మయ్య, వెంకటరామిరెడ్డి, నాగదేవి,సంజీవ రాయుడు,బలరాముడు, బాలస్వామి గాబ్రియేలు, ఉసేని, తదితరులు పాల్గొన్నారు.

# అందరూ కలసిప్రశాంతగా వినాయకచవితినిజరుపుకోవాలి

మాట్లాడుతున్న తహసీల్దార్ సుభద్ర



దొర్నిపాడు సెప్టెంబర్ 11 పల్లె వెలుగు న్యూస్  వినాయకచవితిని పండుగను అందరూ కలిసిమెలిసి ఎలాంటి సంఘటనలుచోటుచేసుకోకుండాప్రశాంతగా జరుపుకోవాలని తహసీల్దార్ సుభద్ర వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పీస్ కమిటీసమావేశంనిర్వహించారు. ఈసందర్భంగఆమెమాట్లాడుతూ డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, విగ్రహాలను పెద్దవి కాకండా చిన్నవి తెచ్చుకోవాలని సూచించారు. చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అల్లర్లు, గోడవలకు తావులేకుడా కమిటీసభ్యులుచూసుకోవాలన్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కమిటీ సభ్యులు కోరారు. నిమజ్జనం సమయంలో కేసీకెనాల్ వద్ద లైటింగ్, క్రేన్ ఎర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ మాధవ, డిప్యూటీ ఎంపీడీఓ చంద్రమౌళి, కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మ, చక్రవర్తినాయుడు, రమణారెడ్డి, రాఘవరెడ్డి, నారాయణ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# ఐదు రోజుల పని విధానం అమలు చేయాలి.

- **బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం.**
- **సిఐటియు, బ్యాంకు ఉద్యోగ సంఘాల హెచ్చరిక.**

ఆదోని (పల్లె వెలుగు): బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయడంతో పాటు, బ్యాంకింగ్ రంగంలోని ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. అంజిబాబు, ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, ఏఐబీఏ కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం ఆదోని పట్టణంలో బ్యాంకు ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఏరియా హాస్పిటల్ సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంకు నుంచి బీమా సర్కిల్ మీదుగా ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట సమ్మె సభ నిర్వహించారు. ఈ సభకు ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ అధ్యక్షత వహించారు. సమ్మె సభలో యూనియన్ కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. అంజిబాబు, సిఐటియు నాయకులు తిప్పన్న, పి.ఎస్. గోపాల్, ముక్కన్న, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం నాయకులు అక్బర్ బాషా, పెన్షనర్ల సంఘం నాయకులు జాకీర్ హుస్సేన్ తదితరులు మాట్లాడారు. 2024లో కేంద్ర కార్మిక కమిషన్‌తో జరిగిన చర్చల్లో ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని వారు విమర్శించారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు






చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రోత్సాహకాలను కొందరు ఉద్యోగులకు మాత్రమే పరిమితం చేయకుండా అర్హులైన ఉద్యోగులందరికీ అందించాలని కోరారు. బ్యాంకుల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, ఉద్యోగులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఒక్కరోజు సమ్మె చేపట్టామని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల చివరిలో మూడు రోజుల సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అవసరమైతే మరింత విస్తృత స్థాయిలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. బ్యాంకు ఉద్యోగులు చేపట్టే న్యాయమైన పోరాటాలకు సిఐటియు ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని అంజిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు నాగరాజు, కుద్దూస్, విజయరాజు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే పాలన..

- సమస్యల పరిష్కారానికి అధికారుల కార్యాచరణ.
- ‘ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు’తో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి.
- మంత్రాలయంలో ప్రజల అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.

ఆదోని (పల్లె వెలుగు): ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి వేగంగా పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, అధికారులే గ్రామాలు, మండలాలకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ‘ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు’ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంత్రాలయం నియోజకవర్గంలో తొలి పర్యటన నిర్వహించారు. మంత్రాలయం మండల కేంద్రంలోని హెచ్.ఆర్.బి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు రెవెన్యూ, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, గృహ వసతి, పింఛన్లు, భూ సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన వినతులను అధికారులకు అందజేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని పరిష్కార మార్గాలను అన్వేషించాలని జేసీ







క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని సంబంధిత శాఖలకు పంపించి, ప్రభుత్వ నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన సమస్యలను వేగంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అందిన వినతులపై బాధ్యతాయుతంగా స్పందించి నిర్ణీత గడువులో పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి వేగం పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజా కృష్ణారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఫయాజ్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. పేద ప్రజలు



ఆపదలో ఉంటే ‘నేనున్నాను’ అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 39 మందికి 25 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి  విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు  చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 39 మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 25 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్  క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇప్పటి వరకు 29 సార్లు 546 మందికి 4,05,21,234 రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు.  ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, పిట్టల హనీఫ్ , ఉప్పరి సురేష్ కుమార్, మున్నా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో

## నంద్యాల జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి ప్రశంసలు.

- ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్న కలెక్టర్ చర్యలు అభినందనీయం.
- సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు జిల్లా కేంద్రంలో ఉచిత భోజన సదుపాయం.
- ప్లాస్టిక్ రహిత విధానంలో స్టీల్ ప్లేట్లు, గ్లాసుల వినియోగం.
- వాగులు, వంకల వద్ద 14 అదనపు కల్వర్టులు/వంతెనలకు మంజూరు -- కలెక్టర్ రాజకుమారి గణియా.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులపై అధికారులు వేగంగా స్పందిస్తూ, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడుతున్న నంద్యాల జిల్లా యంత్రాంగం పనితీరును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రాధాన్యతనిస్తూ, వినూత్న విధానాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని ముఖ్యమంత్రి అభినందించారు.

అమరావతిలోని రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 8వ కలెక్టర్ల సదస్సు రెండో రోజు సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలను కలెక్టర్ ముఖ్యమంత్రికి నివేదించారు.

**వాగులు, వంకల వద్ద 14 అదనపు కల్వర్టులు/వంతెనలకు మంజూరు**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె గ్రామ ప్రజలు వాగు దాటి స్మశాన వాటికకు చేరుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి కల్వర్టు నిర్మాణానికి మంజూరు చేసి పూర్తి చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఇదే విధంగా జిల్లాలో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న వాగులు, వంకలను గుర్తించి అభివృద్ధి చేయడంతో పాటు అదనంగా 14 కల్వర్టులు/వంతెనల నిర్మాణానికి మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. మంజూరైన పనుల్లో దాదాపు అన్ని పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నాయని కలెక్టర్ సీఎంకు నివేదించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను కేవలం పరిష్కరించడమే కాకుండా, సమస్యకు మూలకారణాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు.

**సుదూర ప్రాంతాల ప్రజలకు ఉచిత భోజన సదుపాయం**

శ్రీశైలం, పాణ్యం, ఆత్మకూరు, నంద్యాల తదితర సుదూర ప్రాంతాల నుంచి సుమారు 400 మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావడానికి రెండు నుంచి మూడు గంటల సమయం పడుతున్న నేపథ్యంలో, జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రజలకు భోజనం అందించడంతో పాటు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. డిస్పోజబుల్ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను వినియోగిస్తూ ప్లాస్టిక్ రహిత విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సౌకర్యవంతంగా కూర్చుని భోజనం చేసేలా తగిన ఏర్పాట్లు చేసినట్లు ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారుల స్పందన, గ్రీవెన్స్ నిర్వహణ విధానం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్న జిల్లా యంత్రాంగం పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.

---

# సైనికుల్లా పోరాడదాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురేద్దామని పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల




గడ్డపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గర్జించిన తీరు చూస్తే ఇదే ప్రశ్న ప్రతి ఒక్కరి గుండెల్లో మెదులుతుంది. నంద్యాల చాబోలు రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు... అధికార కూటమి ప్రభుత్వ మోసాలపై ఉవ్వెత్తున ఎగసిపడ్డ ఆగ్రహజ్వాల! కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్సీపీ సీఈసీ సభ్యుడు పీపీ నాగిరెడ్డి, వైసీపీ డోన్ నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి హాజరయ్యారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ....అధికారంలోకి వచ్చి కోటలు కడతామన్నారు... నేడు ప్రజలను కన్నీళ్లలో ముంచేశారు! ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన చంద్రబాబు అండ్ కో, నేడు అధికారంలోకి వచ్చాక ఆ పథకాలన్నింటినీ అటకెక్కించారు. రాష్ట్రంలో వర్షాలు కురక కరువు తాండవిస్తుంటే, కనీసం తాగు, సాగునీరు కూడా ఇవ్వలేని అసమర్థ స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతన్నలు రోడ్డెక్కి పోరాటం చేస్తే తప్ప నీళ్లు విడుదల చేయని ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంపద సృష్టించే పేరుతో ప్రజలను దోచుకోవడమే నేటి పాలకుల ఏకైక అజెండాగా మారిందని ఆరోపించారు. డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా నియామకాల మోసాలపై ప్రశ్నిస్తే నోరు మెదపని ఈ ప్రభుత్వానికి ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారన్నారు.

కార్యకర్తలే పార్టీకి ఊపిరి... భయపడే ప్రసక్తే లేదు! శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు --- కార్యకర్తలే పార్టీకి బలమని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం దక్కుతుందని భరోసానిచ్చారు. పోలీసుల పేరుతో, అధికారుల పేరుతో వైసీపీ శ్రేణులను భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ఓవరాక్షన్ చేస్తున్న ప్రతి ఒక్కరి పేర్లూ రాసి పెట్టుకోండి... భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.


సైనికుల్లా కదిలిపోదాం... స్థానిక సంస్థల పీఠం కైవసం చేసుకుందాం!

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా రణరంగంలోకి దూకాలని, ఇంటింటికీ, ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను, వైఫల్యాలను ఎండగట్టాలని ఆదేశించారు. నంద్యాల గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడించే వరకు నిద్రపోయేది లేదని. విజయం మనదే... సమర శంఖం పూరించండని వైసీపీ శ్రేణులకు పిలుపు నిచ్చారు! . వైసిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సాయినాథ్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి, పిపి మధుసూదన్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ సభ్యులు తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి విజయ శేఖర్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, నంద్యాల, గోస్పాడు ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య,లీగల్ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి , అసెంబ్లీ గ్రీవియన్స్ అధ్యక్షుడు వివేకానంద రెడ్డి, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసీపీ జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టి.వి రమణ, వైసీపీ రాష్ట్ర ర్ సెల్ జనరల్ సెక్రటరీ శంకర్ నాయక్, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి ఆంజనేయులు, వైసీపీ మండల అధ్యక్షులు బసవేశ్వర రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ప్రహల్లాద రెడ్డి, ఆర్.వి. సుబ్బారెడ్డి, నెరవాటి సత్యానారాయణ, వైసీపీ జిల్లా సెక్రటరీ దేవనగర్ బాషా, మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వార్డు ఇంచార్జ్ లు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# పెన్షన్ల దరఖాస్తుల గడువు పెంచాలి సిపిఐ బనగానపల్లె సమితి

కొలిమిగుండ్ల (పల్లెవెలుగు న్యూస్ )రిపోర్టర్



మహేష్:- బనగానపల్లె లో సామాజిక భద్రతా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)గా డిమాండ్ చేస్తున్నాము అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కళాకారులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు డప్పు కళాకారులూ చర్మకారుల మరియు ఇతర పేద, బలహీన వర్గాల ప్రజలు దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరింది. పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియకు ప్రభుత్వం విధించిన గడువు తక్కువగా ఉండటంతో అనేక మంది అర్హులు దరఖాస్తు,చేసుకోలేకపోయారని సిపిఐ పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం, సాంకేతిక సమస్యలు, ధ్రువపత్రాల సేకరణలో జాప్యం, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితుల కారణంగా పలువురు అర్హులు దరఖాస్తు,చేసుకోలేకపోతున్నారని తెలిపింది. అందువల్ల దరఖాస్తుల స్వీకరణ గడువునుఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని, ప్రతి గ్రామం మరియు వార్డు సచివాలయంలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సిపిఐగా విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి అర్హతను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని సిపిఐ స్పష్టం చేసింది. తిరస్కరించిన దరఖాస్తులకు కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేసి, అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు పెన్షన్ అనేది దానం కాదని, పేదలు మరియు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పించాల్సిన సామాజిక భద్రత అని సిపిఐ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దరఖాస్తుల గడువు పొడిగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమం లొ సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు అవుకు మండల కార్యదర్శి నాగంజనేయులు సుబ్బయ్య రాజాక్ బాషా సునీల్ ఆచారి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

---

# పోలకల్ గ్రామంలో గడ్డివాములకు అగ్నిప్రమాదం

సి.బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 11 సి బెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో



శుక్రవారం అర్ధరాత్రి 12.00 గంటలకు బైని బుడ్డన్న కు చెందిన ఒక పెద్ద గడ్డివాము మరియు రెండు చిన్న గడ్డివాములకు అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి.ఈ ఘటనలో గడ్డివాములు మంటల్లో పూర్తిగా కాలిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ వేణుగోపాల్ రాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం ఇప్పటివరకు తెలియరాలేదని సబ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు

# సి.బెళగల్ ను కరువు మండలంగా ప్రకటించాలి.సీపీఎం

సి. బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 11 సి.బెళగల్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా




ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జే. మోహన్ డిమాండ్ చేశారు. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని కోరారు. ఈ మేరకు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చిన్న అక్బర్ అధ్యక్షతన ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పత్తితో పాటు ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని నాయకులు తెలిపారు. రైతులు భారీ పెట్టుబడులు పెట్టి అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు ప్రత్యేక సహాయం అందించాలని, పంట రుణాలు మాఫీ చేయాలని, ఉపాధి పనులు కల్పించాలని, పశుగ్రాసం, విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఖాజా హుస్సేన్, సుందర్ రాజు,రంగన్నతో పాటు పలువురు నాయకులు ఉన్నారు


# నేడు విద్యుత్ సరఫర అంతరాయం



గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 11 గూడూరు పట్టణంలో ఎస్ ఎస్ 12 డి టి ఆర్ పని చేయడంలో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంట వరకు ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా మరియు తూర్పు బీసీ కాలనీ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని విషయాన్నిగమనించి.రైతులు ,వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని శ్రీనివాస నాయక్ తెలిపారు.

## అధికారులున్నా.. పెత్తనం మాజీ వాలంటీర్లదేనా?.

- రామదుర్గం సచివాలయంలో వ్యవహారాలపై ప్రజల్లో అనుమానాలు.
- పనుల కోసం ముందుగా వారినే సంప్రదించాల్సి వస్తోందంటూ ఆరోపణలు.
- సామాన్యుల కష్టాలపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి.




ఆదోని (పల్లె వెలుగు): ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామ సచివాలయంలో కొంతమంది మాజీ వాలంటీర్ల ప్రభావం కొనసాగుతోందంటూ స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సచివాలయంలో అధికారులు, సిబ్బంది ఉన్నప్పటికీ కొన్ని విషయాల్లో మాజీ వాలంటీర్ల సూచనలకు ప్రాధాన్యత లభిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సచివాలయానికి వచ్చే ప్రజలు తమ సమస్యలను ముందుగా మాజీ వాలంటీర్లకు చెప్పి, వారి ద్వారా సిబ్బందికి చేరవేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు మాజీ వాలంటీర్లు ప్రతిరోజూ సచివాలయానికి వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. సాధారణ ప్రజలు తమ పనుల కోసం వేచి ఉండాల్సి వస్తుండగా, పలుకుబడి ఉన్నవారి పనులకు త్వరగా స్పందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సచివాలయ అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది. ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాలు నిబంధనల ప్రకారం సాగాలని, ప్రజలందరికీ సమానంగా సేవలు అందేలా చూడాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి

-అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి,
-మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు.



ఆదోని (పల్లె వెలుగు): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఆదోని డీఎస్పీ సూచనలతో ఇస్వీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి. మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదోని మండలం ధనాపురం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు సూచించారు. ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక అవగాహన మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, వాటి వల్ల కలిగే పరిణామాలు, నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు ప్రజలకు వివరించారు. ఎక్కడైనా నేరం జరిగినా, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించగలమని, పండుగలను సోదరభావంతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్వీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి. మహేష్ కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు పరిశీలించుకునేందుకు అందుబాటులో ఓటర్ల జాబితా.



రుద్రవరం. పల్లె వెలుగు : ప్రజలు పరిశీలించుకునేందుకు ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచామని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద రుద్రవరం మండలం ఎంపీటీసీ ఫోటో ఎలక్ట్రికల్ రోల్స్ ఓటర్ల జాబితా శుక్రవారం ప్రచురించామని ఎంపీడీవో తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపిటిసి ఫోటో ఎలక్ట్రికల్ రోల్స్ ఓటర్ల జాబితాను మండల పరిషత్ కార్యాలయం నందు అందుబాటులో ఉంచామని మండలంలోని ప్రజలు ఈ ఓటర్ జాబితాను పరిశీలించుకోవలసిందిగా ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు, ఏవో సుబ్రహ్మణ్యం, నరేష్ పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.





రుద్రవరం. పల్లె వెలుగు : ఫారెస్ట్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి అన్నారు. శుక్రవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆవరణలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అటవీ రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి మాట్లాడుతూ అటవీ అమరవీరుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి, అడవులను, వన్యప్రాణులను ఐకమత్యంతో, చిత్తశుద్ధితో రక్షించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం అటవీ అధికారుల సేవలను స్మరించుకుంటూ అటవీ అమరవీరులకు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాసులు రెడ్డి , డి వనిపెంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రామకృష్ణ, జి శ్రీనివాసులు, వి జేమ్స్ పాల్, మాబుఖాన్,బీట్ ఆఫీసర్లు సురేంద్ర గౌడ్, నాగ హుస్సేనయ్య, నరసింహారెడ్డి, సుభాష్ , నగేష్ సిబ్బంది ఉన్నారు.

## రైతుల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చొరవతో

# 80 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

- రీ-సర్వే తప్పిదాలను సరిదిద్ది 109.43 ఎకరాల భూమి తిరిగి పట్టాగా నమోదు
- కల్లూరు మండలం పర్ల గ్రామంలో 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' ప్రచారం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ-సర్వే తప్పిదాల వల్ల భూహక్కులు కోల్పోయి తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులకు పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి అండగా నిలిచి శాశ్వత పరిష్కారం చూపారు. కల్లూరు మండలం పర్ల గ్రామంలో గతంలో ఆన్‌లైన్ వెబ్‌ల్యాండ్-1లో స్పష్టమైన పట్టా భూములుగా నమోదై ఉన్న 109.43 ఎకరాల భూమిని, రీ-సర్వే సమయంలో రెవెన్యూ రికార్డుల్లో తీవ్ర తప్పిదాల కారణంగా ఎండోమెంట్ (దేవాదాయ) భూములుగా వెబ్‌ల్యాండ్-2లో నమోదు చేశారు. దీనివల్ల గ్రామానికి చెందిన సుమారు 80 మంది రైతులు తమ సొంత భూములపై హక్కులు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై బాధితులు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని ఆశ్రయించగా, ఆమె వెంటనే స్పందించి కర్నూలు జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా సమీక్షించారు. క్షేత్రస్థాయి పరిశీలన జరిపించి, సాంకేతిక లోపాలను సరిదిద్ది ఆ భూమిని తిరిగి వెబ్‌ల్యాండ్-1లో పట్టా భూమిగా ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేయించారు.

శనివారం పర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బాధిత 80 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను స్వయంగా పంపిణీ చేశారు. ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్య పరిష్కారం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికీ కూటమి సంక్షేమ పథకాలు

అనంతరం గ్రామంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి పేదవాడికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఆరేళ్లకు పారామెడికల్ కోర్సులు.. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

- నాలుగేళ్ల కోర్సును నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి.
- నెలకు రూ.15 వేల స్టైఫండ్ చెల్లించాలి.. ప్రభుత్వ హాస్టళ్లను ఏర్పాటు చేయాలి: ఎస్ఎఫ్ఐ.






ఆదోని (పల్లె వెలుగు): పారామెడికల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పారామెడికల్ విద్యార్థులతో కలిసి శుక్రవారం ఆందోళన చేపట్టారు. మెడికల్ కళాశాల నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం ఏవో రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. నాలుగేళ్లలో పూర్తికావాల్సిన పారామెడికల్ కోర్సులను ఆరేళ్ల వరకు సాగదీస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం సరికాదన్నారు. పరీక్షలు నిర్వహించడం, ఫలితాలు విడుదల చేయడం, ఇంటర్న్‌షిప్ పూర్తి చేయడం వంటి అంశాల్లో జరుగుతున్న జాప్యంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

### ఇంటర్న్‌షిప్ చేస్తున్నా.. స్టైఫండ్ ఏదీ?

పారామెడికల్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్ సమయంలో ఆసుపత్రుల్లో సేవలు అందిస్తున్నప్పటికీ వారికి సరైన స్టైఫండ్ చెల్లించకపోవడం అన్యాయమన్నారు. ఇంటర్న్‌షిప్ చేస్తున్న ప్రతి పారామెడికల్ విద్యార్థికి నెలకు రూ.15,000 స్టైఫండ్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వ హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

పారామెడికల్ విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ సదుపాయం లేకపోవడంతో బయట రూములు అద్దెకు తీసుకుని ఉండాల్సి వస్తోందన్నారు. పెరుగుతున్న అద్దెలను చెల్లించలేక విద్యార్థులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ప్రభుత్వ హాస్టల్ వసతి కల్పించాలని కోరారు.

### స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల చేయాలి

విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన స్కాలర్‌షిప్‌లను సకాలంలో విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పారామెడికల్ విద్యార్థుల పరీక్షలను సకాలంలో నిర్వహించి, ఫలితాలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోర్సులను నిర్ణీత కాలంలో పూర్తి చేసేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.

---

# అర్బన్‌లో టీడీపీ జోష్.. స్థానిక ఎన్నికలపై ఫోకస్!

**62 డివిజన్లలో జెండా ఎగరేయడమే లక్ష్యం.**
**కార్యకర్తలే పార్టీకి బలం.. కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా టీడీపీ: మాన్వి దేవేంద్రప్ప.**






ఆదోని (పల్లె వెలుగు): అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకుల విస్తృతస్థాయి సమావేశం పట్టణ అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ సూచనల మేరకు జరిగిన ఈ సమావేశానికి అనంతపురం అర్బన్ అబ్జర్వర్ మాన్వి దేవేంద్రప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టీడీపీ సీనియర్ నాయకుడు బుగ్గయ్య చౌదరి పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాలకు టీడీపీ అండ

ఈ సందర్భంగా అబ్జర్వర్ మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీగా ప్రజల్లో గుర్తింపు ఉందన్నారు. బీసీలకు ఉన్నత పదవులు కల్పించడంతో పాటు క్షేత్రస్థాయిలో సామాజిక న్యాయం కోసం పార్టీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. సామాన్య కార్యకర్తను పార్టీ అధినేత స్థాయికి తీసుకెళ్లే పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. సామాన్య బీసీ మహిళా కార్యకర్తకు ఎమ్మెల్సీ వంటి ఉన్నత పదవి దక్కడం కార్యకర్తల పట్ల పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

### అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని మాన్వి దేవేంద్రప్ప సూచించారు. ప్రజలతో సానుకూలంగా మెలుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వ హయాంలో అమరావతి, భోగాపురం విమానాశ్రయం, మూడు రాజధానుల అంశాలపై ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి అప్పటి పాలకులకు తగిన సమాధానం చెప్పారని అన్నారు.

ఎర్రబస్సు కూడా రాని ప్రాంతంగా చెప్పిన భోగాపురానికి విమానాశ్రయం వస్తోందని, అమరావతిని స్మశానం అన్నవారి మాటలకు భిన్నంగా చంద్రబాబు నాయుడు అమరావతిని అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు.

### 62 డివిజన్లలో టీడీపీ విజయమే లక్ష్యం

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతపురం అర్బన్ పరిధిలోని 62 డివిజన్లను కైవసం చేసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజయాన్ని కానుకగా అందించాలని మాన్వి దేవేంద్రప్ప పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా టీడీపీకి కంచుకోట అని మరోసారి నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. యువ నాయకుడు నారా లోకేష్‌కు అనంతపురం జిల్లా టీడీపీ అడ్డా అని నిరూపించేలా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో 12 క్లస్టర్లకు చెందిన నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు.

# చెత్తతో కంపు.. మురుగుతో ముప్పు!

**ఆసుపత్రి వెనుక ప్రాంతంలో ప్రజల అవస్థలు.**
**మున్సిపాలిటీ స్పందించకపోతే మరోసారి కోర్టును ఆశ్రయిస్తా: న్యాయవాది గిరిధర్.**



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వెనుక ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త, నిలిచిపోయిన మురుగు నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యాయవాది సి. గిరిధర్ ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. తన ఇంటి పరిసరాలతో పాటు ఎలిమెంటరీ పాఠశాల, బ్యాంకులు, బీజేపీ కార్యాలయం ఉన్న ప్రాంతంలో పెద్దఎత్తున చెత్త పేరుకుపోయిందని తెలిపారు. డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీంతో జ్వరం, ఫ్లూ తదితర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.


**కోర్టును ఆశ్రయించినా.. సమస్య మళ్లీ మొదటికే!**

ఈ సమస్యపై ఇప్పటికే ఆదోని 2వ అదనపు జిల్లా జడ్జి (2వ ఏడీజే) కోర్టులో పీఎల్‌సీ కేసు దాఖలు చేసినట్లు గిరిధర్ తెలిపారు. కోర్టును ఆశ్రయించిన అనంతరం కొంతకాలం చర్యలు చేపట్టినా, ప్రస్తుతం పరిస్థితి మళ్లీ యథాతథంగా మారిందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని, డ్రైనేజీలను శుభ్రం చేసి మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

**చర్యలు లేకుంటే మరోసారి కోర్టులోనే!**

మున్సిపాలిటీ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించకపోతే మరోసారి కోర్టును ఆశ్రయించి కేసు దాఖలు చేస్తానని న్యాయవాది సి. గిరిధర్ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. సి. గిరిధర్, న్యాయవాది, ఆదోని (15/447)

# కర్నూలు మెడికల్ కాలేజీ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి: ఆచూకీ కోసం పోలీసుల గాలింపు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు మెడికల్ కాలేజీ ప్రధాన ద్వారం పక్కన రోడ్డుపై శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కర్నూలు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో కాలేజీ మెయిన్ గేట్ సమీపంలో ఓ వ్యక్తి విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. త్రీటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 40 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఎడమ కాలుకు పోలియో ఉందని



తెలిపారు. చామనచాయ రంగు, మాసిన గడ్డంతో ఉన్న సదరు వ్యక్తి పసుపు-నలుపు చారల టీ-షర్ట్, ముదురు నీలం రంగు లోయర్ ధరించి ఉన్నాడు. మృతదేహం లభ్యమైన ప్రదేశంలో దివ్యాంగులు ఉపయోగించే మూడు చక్రాల సైకిల్ (హ్యాండీక్యాప్డ్ ట్రైసైకిల్) కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తికి సంబంధించిన వివరాలు లేదా ఆచూకీ తెలిసిన వారు తక్షణమే కర్నూలు త్రీటౌన్ సీఐ (9121101061), ఎస్ఐ (9347331804) లేదా స్టేషన్ ల్యాండ్‌లైన్ నంబర్ 08518-277187 కు సమాచారం అందించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో కోరారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైద్యం ప్రజల హక్కు.. ప్రైవేటీకరణకు తావివ్వొద్దు!

**పీపీపీ విధానంలో వైద్య విద్య ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి.**
**ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వైద్యం, వైద్య విద్య కొనసాగాలి పీడీఎస్ఓ.**

ఆదోని (పల్లె వెలుగు): ప్రజారోగ్యం, వైద్య విద్యపై పీడీఎస్ఓ ప్రచురించిన 'స్టూడెంట్ ప్రత్యేక సంచిక' ఆవిష్కరణ సభ ఆదోని మహర్షి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పీడీఎస్ఓ ఆదోని డివిజన్ కార్యదర్శి శివ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకుడు రఘురామయ్య, పత్రికా విలేఖరి దశరథి రాముడు, మాజీ విద్యార్థి ఉద్యమ నాయకుడు కురునేలు, తెలుగు ఉపాధ్యాయుడు నల్లారెడ్డి, పీడీఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్, ఎన్‌వైఎస్ రంగస్వామి, విరేష్ తదితరులు పాల్గొని సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైద్యం, వైద్య విద్య ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాల్సిన అవసరాన్ని 'స్టూడెంట్ ప్రత్యేక సంచిక' స్పష్టంగా వివరిస్తోందన్నారు. వైద్యం ప్రతి ఒక్కరి హక్కు అని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

**వైద్య విద్య ప్రైవేటీకరణను అడ్డుకోవాలి**

ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతూనే జీవో నంబర్ 107, 108 ద్వారా వైద్య విద్యను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా పీపీపీ



విధానంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**పేదలకు ఉచిత వైద్యం అందించాలి**

వైద్యం ఖరీదైన సరుకుగా మారడంతో పేద,




మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులే ప్రజలకు అండగా నిలిచాయని గుర్తుచేశారు. మరోవైపు కొన్ని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులు, అనవసర పరీక్షల పేరుతో ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు.

ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. పీపీపీ విధానంలో వైద్య విద్య ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి ముని, కాశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 11 పల్లె వెలుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శుక్రవారం పట్టణంలోని తమ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా ప్రజలు పలు సమస్యలపై వినతి



పత్రాలు ఎమ్మెల్యేకు అందజేశారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా, ఇల్లు, ఇంటి స్థలాలు, కావాలని, ఆరోగ్య సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు ఇచ్చిన వినతి పత్రాలు ఇవన్నీ కచ్చితంగా సంబంధిత అధికారులతో మాట్లాడి,ఒక్కటి త్వరలోనే చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. అలాగే ప్రజలు ఇచ్చిన సమస్యలను ప్రతి ఒక్కటి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని, ప్రజలందరికీ సమస్యలు లేకుండా చూసుకుంటామని తెలిపిన ఎమ్మెల్యే అన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీ భరోసా




ఎమ్మిగనూరు, పల్లె వెలుగు సెప్టెంబర్ 11: రాష్ట్ర పార్టీ సూచనల మేరకు, జిల్లా ఇన్‌చార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ ఆదేశాలతో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, జనతా వారధి జిల్లా కోకన్వీనర్ గురురాజు దేశాయ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో 'జనతా వారధి' కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో అందిన 27 సామాజిక పింఛన్లకు సంబంధించిన వినతులపై సచివాలయ అధికారులను కలిసి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివదాస్, బీఎల్ నారాయణ, రామన్నగౌడ్, ప్రవీణ్‌రెడ్డి, గాజుల సురేంద్ర, జట్టప్ప, దండు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగువ దిగువ అహోబిలంలోరూ.25 కోట్లతో అభివృద్ధి పనులు

- **ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**
- **అహోబిలం క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం**

ఆళ్లగడ్డ ప్రతినిధి, సెప్టెంబర్ 11 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. శుక్రవారం అహోబిలం క్షేత్రాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సందర్శించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహోబిల క్షేత్రంలో

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం అన్నారు.**

అహోబిలం పుణ్యక్షేత్రాన్ని దృష్టిలో ఉంచుకొని ఎగువ,దిగువ క్షేత్రాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులను మంజూరు చేసిందని ప్రభుత్వం వెల్లడించింది. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి వచ్చే భక్తులకు పరిశుభ్రంగా, సుందరంగా, అన్ని సౌకర్యాలతో ఉండేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వివరించారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అహోబిలం పుణ్యక్షేత్రాన్ని రాజకీయ అవసరాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అహోబిలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

కేంద్రం మంజూరు చేసిన రూ.25 కోట్లను ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు కేటాయించినట్లు తెలిపారు. తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే అఖిలప్రియ తెలిపారు.





ఎగువ అహోబిలం రూ.3.5 కోట్లతో పనులు



అటవీ శాఖ నుంచి వచ్చిన కొన్ని అభ్యంతరాల కారణంగా కొన్ని పనులను తొలగించాల్సి వచ్చినప్పటికీ, అనుమతులు లభించిన పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు తెలియజేసారు. దిగువ అహోబిలం రూ.18.7 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలిపారు. ఇందులో ఆలయ మ్యూజియం, పార్కింగ్ సౌకర్యాలు, టాయిలెట్ బ్లాకులు, స్ట్రీట్ లైట్లు, మఠాల వద్ద లైటింగ్, సీసీ కెమెరాలు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి

ఎగువ అహోబిలం ప్రాంతం అటవీ శాఖ పరిధికి సంబంధించిన అంశాల కారణంగా మొదట ప్రతిపాదించిన సుమారు రూ.6.5 కోట్ల పనుల్లో కొన్ని తొలగించాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం అనుమతి లభించిన మేరకు సుమారు రూ.3.5 కోట్లతో ఆలయానికి ముందున్న మండపాల నిర్మాణానికి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పనులకు కూడా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అహోబిలం అభివృద్ధి విషయంలో భక్తులు, స్థానికులు, దేవుడిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలు, మఠాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు చేపడతామని ప్రభుత్వం స్పష్టం చేసింది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు అహోబిలం ప్రాంతాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ పాపిరెడ్డి ,గూడూరు సంజీవరాయుడు, ఎస్ ఎల్ వి రమణ శివారెడ్డి ముకుందాపురం సంజనాయుడు నాగేశ్వరరావు అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా

**డాక్టర్ మాచాని సోమనాథ్,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 11 ఎమ్మిగనూరు మండలంలోని పార్లపల్లి గ్రామంలో పర్యటించి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త బాబు రెడ్డి ఇటీవల కాలంలో మృతి చెందటం జరిగినది. ఈరోజు బాబు రెడ్డి గారి స్వగృహానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఈ విషాద సమయంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పడం జరిగింది. "మీకు ఎలాంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటాం" అంటూ కుటుంబ సభ్యులకు డాక్టర్ మాచాని సోమనాథ్ భరోసా కల్పించారు. కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10,000/- ఆర్థిక సహాయం అందించి, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చాడు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com